ChimataMusic.com

# జాబిలి అందం కన్నా.. నాచెలి అందం మిన్న!!

**చిత్రం: ముత్తైదువ (1979)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: C నారాయణరెడ్డి**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

జాబిలి అందం కన్నా..

నాచెలి అందం మిన్న!!

జాబిలి అందం కన్నా..

నాచెలి అందం మిన్న!!

చీకటినే వెలిగించేది జాబిలీ..

ఆ వెలుగునే వెలిగించేది, నా చెలి!!

జాబిలి అందం కన్నా..

నాచెలి అందం మిన్న!!

**చరణం 1:**

జాబిలి చిలికే పూవుల వెన్నెల..

జాము దాటితే మాసిపోతుంది..

జాబిలి చిలికే పూవుల వెన్నెల..

జాము దాటితే మాసిపోతుంది..

నా చెలి పెదవుల నవ్వుల వెన్నెల

నా చెలి పెదవుల నవ్వుల వెన్నెల

పగలు రేయి చిగురులు వేస్తుంది..

జాబిలి అందం కన్నా..

నాచెలి అందం మిన్న!!

**<u>చరణం 2:</u>**

అంతగ మెరిసే జాబిలి నుదుటా..

ఎంతకు తీరని కళంకమున్నది..

సిగ్గుతొ ఒదిగే నా చెలి నుదుటా..

చెరగని కుంకుమ తిలకమున్నది..

జాబిలి అందం కన్నా..

నాచెలి అందం మిన్న!!

చీకటినే వెలిగించేది జాబిలీ..

ఆ వెలుగునే వెలిగించేది, నా చెలి!!

జాబిలి అందం కన్నా..

నాచెలి అందం మిన్న!!

చంద్రబింబమే తిలకం దిద్దగా..

తారకలే హారతులివ్వగా..

పెళ్ళి పడుచైన నా చెలిని దీవించ..

విచ్చేయునులే.. ఆది ముత్తైదువ..

విచ్చేయునులే ఆది ముత్తైదువ!!